## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### -జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 28, ప్రభాతవార్త:**
ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే ఉద్యోగులందరూ ఉదయం 8 గంటలకు ఫెసిలిటేషన్ సెంటర్ కు చేరుకొని పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం 9 గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకోవాలని తెలిపారు. విధులకు ఆలస్యంగా లేదా గైరాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# మిగిసిన ఎన్నికల ప్రచార ఘట్టం

## -ఊపిరి పీల్చుకున్న రాజకీయ పార్టీలు

**శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త**
ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 5గంటల తరువాత ముగిసింది. శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తమ ప్రచార కార్యక్రమాన్ని ముగించారు. ఆయా గ్రామాల్లో తమ అభ్యర్థుల గెలుపు కోసం బైక్ ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించి ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచార ఘట్టం ముగిస్తుండటంతో మండలాల్లో, మున్సిపాల్టీలోనూ పోటాపోటీన ప్రచారాలను నిర్వహించి ఆయా పార్టీల నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. ఆయా పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు గ్రామాల, వార్డుల నుంచి పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం 5గంటలకు తమ ప్రచార ఘట్టంను ముగించి ఇక వ్యక్తిగత కలిసి ప్రచారాలకు దిగనున్నారు. పోటాపోటీనా ఎన్నికల ప్రచారాలను నిర్వహించుకుని ముగించారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికలు (పోలింగ్) జరుగుతున్న సంగతి తెలిసిందే. మేడ్చల్ నుంచి 22మంది ఎన్నికల బరిలో ఉన్నప్పటికీ బిఆర్ఎస్ నుంచి చామకూర మల్లారెడ్డి, కాంగ్రెస్ నుంచి తోటకూర వజ్రేశ్ యాదవ్, బిజెపి నుంచి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు పోటీ చేస్తూ ప్రచారాన్ని ముమ్మరంగ నిర్వహించారు. మరి కొన్ని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు కూడ ప్రజలను ఆకట్టుకోవటానికి అధికార పార్టీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల్లోకి వెళ్లి తమ మునిఫెస్టోలను వివరించి గెలిపించాలని కోరుకున్నారు.

# ష్..గప్ చుప్...



## -మూగబోయిన మైకులు...
## -ఎన్నికల ప్రచారానికి తెర పడటంతో ఓటర్లను కలిసేందుకు అభ్యర్థుల తంటాలు..

**వికారాబాద్,నవంబర్ 28, ప్రభాతవార్త:**
ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ప్రతి నిత్యం ఆయా పార్టీల అభ్యర్థులకు సంబంధించి ఎన్నికల ప్రచార వాహనాలు తెగ తిరిగేవి. పొద్దున లేచింది మొదలు..రాత్రి నిద్రపోయేంత వరకు ప్రచార వాహనాల గోలతో పల్లెలు, పట్టణాలు మారు మ్రోగాయి. దానికి తోడు సభలు, సమావేశాలు అంటూ ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు డీజే సౌండ్‌లతో చెవులు చిల్లులు పడేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. అభ్యర్థుల నామినేషన్ల అనంతరం ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకొంది. మంగళవారం సాయం త్రం 5 గంటల తర్వాత ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని ఎన్నికల అధికారులు తెలుపడంతో పల్లెలు, మొదలు పట్టణాల్లో సైతం నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రచారానికి తెర పడటంతో ఓటరును కలిసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. ఎన్నికల అధికారులు గట్టి నిఘా ఉంచడంతో ఓటరును కలిసే వీలు లేక అభ్యర్థులకు ఓటరు నాడి దొరకడం కష్టతరమైంది. గురువారం పోలింగ్ జరగనుండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఓటరు మహాశయులు ఎవరికి ఓటు వేసి ఆశీర్వ దిస్తారో తెలియక అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.ప్రచారంలో పాల్గొన్న క్రిందిస్థాయి నాయకులు,కార్యకర్తలకులకు ప్రచారం ముగియడంతో కాస్తా ఉపశమనం లభించింది.సామాన్య,మధ్య తరగతి ప్రజలు మాత్రం ఎన్నికల గోల ముగిసిందని,హాయిగా నిద్రపోవచ్చని అంటూ నిట్టూర్చుతున్నారు.

## గ్రామాలను కమ్ముకున్న పొగమంచు



జిల్లెడు చౌదరిగూడ మండలంలో కురుస్తున్న మంచు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 28,(ప్రభాతవార్త):**
ప్రస్తుత శీతాకాలంలో గ్రామాలను ఉదయం సమయంలో పొగమంచు కమ్ముకుంది. మంగళవారం ఉదయం దాదాపు ఎనిమిది గంటల వరకు మంచు కురిసింది. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో మంచు కురువడం వల్లన వ్యవసాయ పనులకు వెల్లే రైతులు వెల్లలేకపోయారు. చలిమంచు కురుస్తుండడం వల్లన దారికూడ కలిపించని పరిస్థితి నెలకొంది. పచ్చని పొలాల్లో మాత్రం ఎంతో సుందరంగ దర్శనమిచ్చాయి.

# మూడవ విడత రాండమైజేషన్ పూర్తి

## -జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి



రాండమైజేషన్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 28, ప్రభాతవార్త:**
జిల్లాలో శాసనసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఓలు, ఎపిఓలు, ఓపిఓలతో పాటు మైక్రో అబ్జర్వర్ల మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ జైలాక్సేల సమక్షంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఓ, ఎపిఓ, ఓపిఓ లతో పాటు మైక్రో అబ్జర్వర్ల మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం మేరీనాట్ పాఠశాల ఆవరణలో చేపట్టిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్ల నోడల్ అధికారి రాంబాబు, ఈడీఎం మహమూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్‌కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

## -ఉప్పల్, మల్కాజ్‌గిరి డీఆర్‌సీ కేంద్రాల పరిశీలన
## -ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు : కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ జిల్లాలోని డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లా పరిధిలో ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ జవహర్‌లాల్‌నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మల్కాజ్‌గిరి నియోజకవర్గం సైనిక్‌పురిలోని భువన్స్ వివేకానంద కళాశాలలో ఏర్పాటు చేసిన డీఆర్‌సీ, స్ట్రాంగ్‌రూమ్, పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి-కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈనెల 30న రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఉప్పల్, మల్కాజ్‌గిరి పోలింగ్ సామాగ్రీ పంపిణీ, స్ట్రాంగ్‌రూమ్, రిట ర్నింగ్ అధికారి కార్యాలయాలను సందర్శించి ఏర్పాట్లపై చర్చించారు. ఈసం దర్భంగా రిటర్నింగ్ అధికారులు అభిషేక్‌అగస్త్య, రవికిరణ్‌లతో కలిసి పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, బూత్ స్థాయి అధికా రులు సమన్వయంతో ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్, టాయిలెట్స్ ఉండేలా క్షే త్రసా ధ్యయిలో సౌకర్యాలు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్‌క్యాస్టింగ్ కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాల ని, ఓటర్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయం లో పోలింగ్‌కు ఏలాంటి అవంతరాలు కల్గకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రిటర్నింగ్ అధికారులు, ఎఈఆ ర్ఓలు, ఆయా శాఖల

# నిరుద్యోగులకు అండగా ఉంటాం

## - హస్తం పార్టీకే ప్రజల బ్రహ్మరథం..
## - కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 28, ప్రభాతవార్త :**
నిరుద్యోగులకు అండగా ఉంటామని, నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించేందకు కృషి చేస్తానని తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతాయని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లబించాయని గుర్తు చేశారు. తాండూరుకు పట్టిన పైలట్ రోహిత్‌రెడ్డి శని వదిలించుకుందామని చెప్పారు. తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకే బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిరుద్యోగ యువ గర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, ఉద్యమకారులు విఠల్, అశోక్‌తో పాటు కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా నిరుద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. ప్రభుత్వ అరాచకాలకు సంబంధించి ఏర్పాటు చేసుకున్న ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్బంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగిందని గుర్తు చేశారు. తాండూరు ప్రాంతంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని, గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను చూపిస్తూ తానే అభివృద్ధి చేశానంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకే బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



ప్లకార్డులను ప్రదర్శిస్తున్న నేతలు.

## అక్రమంగా తరలిస్తున్న డబ్బుల పట్టివేత

### -రూ 7లక్షల21 వేలు స్వాధీనం
### -సిఐ ఆంజనేయులు,ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి



పట్టుకున్న డబ్బులను సీజ్ సేసిన సి,ఐ

**మర్పల్లి నవంబర్ 28 ప్రభాతవార్త:**
ఎన్నికలకు నిబందనలకు విరుద్దంగా డబ్బులు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తును పట్టుకున్న సంఘటన మర్పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సి.ఐ ఆంజనేయులు,మర్పల్లి యస్.ఐ శ్రీధర్‌రెడ్డి ,ప్లైయింగ్ స్కాడ్ కిష్టయ్యగౌడ్,యాదగిరిల కథనం ప్రకారంవివరాలు ఇలా ఇన్నాయి,మంగళవారం నాడు మర్పల్లి మండలంలోని కల్కోడ చౌరస్తావద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరించడంతో గ్రామస్తులు పసికట్టి వారిని తనిఖి చేసి, ప్రశ్నించగా వారివద్ద 7.లక్షల 21వేల రూపాయలు నగదు లభించినట్లు సి.ఐ తెలిపారు.ప్రజల సమాచారం మెరకు ఆ వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు వారు తెలిపారు.

## ఎన్నికల విధులు అధికారులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి

### -మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిథి నవంబరు 28, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు బాధ్యతాయుతంగ పనిచేయాలని, ఎన్నికల ప్రచారం ముగిసినందున ఇక 48గంటల పాటు పోలింగ్ పూర్తి వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఆయన సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ అన్ని శాఖల అధికారులు ఎప్పటికపుడు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగ నిర్వహించాలన్నారు. ఈ విషయంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ నెల 28 సాయంత్రం 5గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం పోలింగ్ ముగిసే వరకు 48గంటల పాటు పకడ్బంధీగ 144సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. 5మంది వ్యక్తుల కంటే ఎక్కువ మంది డోర్‌టు డోర్ ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ రోజు సిబ్బంది సకాలంలో విధులకు చేరుకోవాలన్నారు. పోలింగ్‌కు ముందుగా ఉదయం 5.30గంటలకు మాక్ పోల్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కొనసాగుతుందన్నారు. జిల్లాలో కంట్రోల్ రూమ్ కూడ ఏర్పాటు చేశామని, ప్రతి రెండు గంటలకు ఓ సారి పోలింగ్ శాతంపై ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ అనంతరం ఈవిఎంల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

## -బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 28 (ప్రభాతవార్త) :**
అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మహేశ్వరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ప్రచారం సాయంత్రం 4:45 వరకు చేశారు. ప్రచారంలో ఆమె ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ప్రజల సంక్షేమం,అభివృద్ధి ఏకైక లక్ష్యమన్నారు. మహేశ్వరం నియోజకర్గంలో అనేక సంక్షేమాభివృద్ధి పనులు చేశానని ఆమె తెలిపారు. మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీని మరోమారు ఆదరించాలని ఆమె తెలిపారు.

### సమపాళల్లో సంక్షేమం, అభివృద్ధి

సంక్షేమం, అభివృద్ధి సమపాళల్లో జరుగుతుందని మంత్రి, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి తెలిపారు.కల్యాణలక్ష్మి, షాదీముభారక్, రైతుబంధు,రైతుభీమా, కేసిఆర్ కిట్, ఫించన్లు,సన్నబియ్యం, దళితబం ధు, బీసి బంధు వంటి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ఆశీర్వదించి మరోమారు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంను మరింత అభి వృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ ఫార్మాసిటి, బొక్కల కంపెనీ రాకుండా చేస్తా

### -కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం నవంబరు28,ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు కాలుష్యం వేదజల్లె ఎలాంటి కంపెనీలను రాకుండా చేస్తానని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.మంగళవారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో కాలుష్యం వేద జల్లే కంపెనీలను రాకుండా నివారించేందుకు కంకణం కట్టుకుంటానున్నారు.ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన వారందరికీ భూములు తిరిగి ఇచ్చి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఏర్పడ్డాక ధరణి సమస్య ఉండదని సమస్యలన్నీ మండల తహసీల్దార్ కార్యాలయంలోనే పనులు జరుగుతా యని సామాన్యునికి సేవలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఎస్సీ,ఎస్టీ బిసి కార్పొరేషన్‌లకు పూర్వవైభవం తీసుకొస్తుందని రైతన్నలకు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి తెలంగాణ ప్రజలు కెసిఆర్ పాలనలో విసుగెత్తిపోయారని దుయ్యాబట్టారు.నిరుపేద సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి కాలం దగ్గర పడిందని పేర్కొన్నారు.ప్రజలు బీఆర్ఎస్‌కి ఓటు వేస్తే సామాన్యునికి సంక్షేమం అందదని సంపన్నులకు అందుతుందని మరో పదేళ్లు వెనకపోతుందని రాష్ట్రం అప్పుల పాలవుతుందని కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు.

## డబ్బులు పంచుతున్న ఎంపిటిసిపై కేసు నమోదు

**పూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని డబ్బులు పంచుతూ ఓ ఎంపిటిసి వీడియో కెమెరాకు చిక్కిన సంఘటన పూడూరు మండలం చీలాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.స్థానికులు,ఎస్ఐ గిరి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని చీలాపూర్ గ్రామంలో ఎంపిటిసి రామక్రిష్ణారెడ్డి గ్రామానికి చెందిన ఓటర్లను తన ఇంటికి పిలిపించుకొని బిఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని ప్రమాణం చేయిస్తూ ఒక్కో ఓటరుకు రూ.వేయి చొప్పున ఇస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి సెల్‌ఫోన్‌లో వీడియోను తీశారు.ఈ విషయం ఆన్‌లైన్ ద్వారా చెన్‌గోముల్ పోలీసులకు పిర్యాదు అందగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరి తెలిపారు.

# వైభవంగా అనంతుడి రథోత్సవం..

## -అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం..

**వికారాబాద్,నవంబర్ 28, ప్రభాతవార్త:**
అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి కార్తీక మాస పెద్ద జాతర ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథో త్సవం సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. స్వామివారి రథోత్సవ వేడుక లకు చుట్టూర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో స్వామి వారి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి గంటల తరబడి క్యూ లైన్‌లో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామివారిని గరుడ వాహనంపై ఆలయ వీధుల్లో ఊరేగించారు. ఈ ఊరేగింపులో దేవదా య, ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ రామకృష్ణారావు, ఈఓ నరేందర్, ఆలయ ధర్మకర్త పద్మనాభం పాల్గొన్నారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో స్వామి వారి రథోత్సవాన్ని ఆలయ అర్చకులు నిర్వహించడం జరిగింది. ఈ రథోత్సవంలో భక్తులు పోటీపడి స్వామివారి రథాన్ని లాగారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారు గట్టి బందోబస్తు నిర్వహించారు.



గరుడ వాహన సేవలో పాల్గొన్న దేవదాయ ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ రామకృష్ణరావు

# ప్రచార హోరుకు తెర

## 144 సెక్షన్ అమలు




**తెగిన కరెన్సీ కట్టలు.. పంపకాలు షూరు**

**ఎన్నికలు అనగానే అదో పండుగ వాతావరణంలా కనిపిస్తోంది. ఎందుకంటే నామినేసన్ మొదలుకొని ఓట్లు వేసే నాటి వరకు ఎక్కడ చూసినా జన సందోహం కనిపిస్తుంది. ఉదయం ప్రచారం, సాయంత్రం దావతుల మీద దావతులు జరగడం సహజం.ఎన్నికల సమయం దగ్గరికి రావడంతో అన్ని పార్టీలు అఖరి అస్త్రాలు తీశాయి.ఎన్నికల్లో ఓట్ల కోసం అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ఎన్నికల కమిషన్ ఎంత నిఘా పెట్టినా, ఎన్ని చర్యలు తీసుకున్నా అభ్యర్థులు ప్రచారానికి భారీగా ఖర్చు చేయడంతోపాటు ఓటర్లకు రకరకాల తాయిలాల పంపిణికి తెరతీశారు. అయితే ఎంత ఖర్చు చేసినా, ఎవరెవరికి ఎంత డబ్బు పంచినా, చివరికి వారంతా ఓట్లు వేస్తారో, లేదోన్న ఆందోళన అభ్యర్థులను వెంటాడుతోంది. అందుకే చాలా మంది అభ్యర్థులు మహిళా ఓటర్లను ఎక్కువగా నమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లే నమ్మకంగా పడతాయనే ఉద్దేశంతో వారి ఓట్లను గంపగుత్తగా వేయించుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.అయితే అభ్యర్థులకు సంబంధించిన డబ్బులు, మద్యం దాదాపుగా ఇప్పటికే చేరినట్లు తెలుస్తోంది.**

హైదరాబాద్ నవంబరు 28 ప్రభాతవార్త : గత నెల రోజులుగా హోరెత్తించిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది.దీంతో నగరంలో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు బహిరంగ సభలు, రోడ్‌షోలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారంతో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నించారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు, పార్టీల ముఖ్య నేతలు తీవ్రస్థాయిలో శ్రమపడ్డారు. అసంతృప్తితో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు చేజారకుండా కష్టపడ్డారు. పార్టీల్లో నుంచి వలసలు కొనసాగకుండా అడ్డుకునేందుకు అష్టకష్టాలుపడ్డారు. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలకంటే అధికార పార్టీలో నుంచి ఇతర పార్టీల్లోకి ఎక్కువగా చేరికలు కొనసాగిన విషయం తెలిసిందే. తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రధాన పార్టీల ముఖ్యనాయకులు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ అగ్రనేతలు బహిరంగ సభలు, రోడ్‌షోలు, వీధి సభల ద్వారా పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. ప్రచార పర్వం ముగియనుండటంతో నేతల మాటలు తూటాలుగా పేలుతున్నాయి. అధికారం తమదేనని అన్ని పార్టీలు పట్టుబడుతున్నాయి. ఓటర్లను ఎలాగైనా తమవైపుకు మళ్లించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల ప్రచారాన్ని పెద్ద ఎత్తున భారీ సభలు, సమావేశాలు, రోడ్ షోలతో ప్రజలను ఆకట్టుకునేందుకు ఈ 24 గంటల్లో మరింత దూకుడుగా వ్యవహరిస్తారు. బిజెపి తరపున మోడీ, అమిత్‌షా, నడ్డా, యోగి, పవన్ కళ్యాణ్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల జోరుగా ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు, కవిత విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి రాహుల్, ప్రియాంకగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, డీకే శివకుమార్, సిద్ధరామయ్య, రేవంత్‌రెడ్డిలు సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం సాయంత్రం ఆర్టీసి క్రాస్‌రోడ్డు నుంచి నారాయణగూడ వైఎంసిఏ మీదుగా కాచిగూడ చౌరస్తా వరకు రోడ్‌షో నిర్వహించారు. అశోక్‌నగర్‌లో నిరుద్యోగ విద్యార్థులతో రాహుల్‌గాంధీ నగర కేంద్ర గ్రంథాలయం వద్ద కూర్చుని ముచ్చటించడం సంచలనం కలిగించింది. బావార్చీ హోటల్‌లో బిర్యానీ కూడా సేవించారు. దీనికితోడుగా కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, టిపిసిసి అధ్యక్షుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ అభ్యర్థుల తరఫున మంత్రి కెటిఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

### నగరంలో 144 సెక్షన్ అమలు: సీపీ సందీప్ శాండిల్య



అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగియడంతో నగరంలో 144 సెక్షన్ అమల్లోకి వచ్చినట్లు నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య వెల్లడించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం, కల్లు దుకాణాలు మూసివేయనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ముగిసేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడా ఐదుగురికి మించి గుమిగూడొద్దని హెచ్చరించారు. ఈ మేరకు మూడు కమిషనరేట్ల కమిషనర్లు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల కోసం భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. 45వేల మంది రాష్ట్ర పోలీసులు, 3వేల మంది ఇతర శాఖలకు చెందిన సిబ్బంది, 50 కంపెనీల స్పెషల్ పోలీసులు, 375 కంపెనీల కేంద్ర బలగాలు, పక్క రాష్ట్రాలకు చెందిన 23,500 మంది హోంగార్డులు (కర్నాటక నుంచి 5వేలు, మహారాష్ట్ర నుంచి 5వేలు, ఛత్తీస్‌గఢ్ నుంచి 2500, మధ్య ప్రదేశ్ నుంచి 2వేలు, ఒడిశా నుంచి 2వేల మంది హోంగార్డులు) బందోబస్తులో ఉన్నారు.

## పాతబస్తీలో హోరాహోరీగా ముగిసిన ఎన్నికల ప్రచారం


చార్మినార్, నవంబరు 28 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగి యటంతో పాతబస్తీలో ఏఐఎంఐఎం, కాంగ్రెస్, బిజెపి, ఎంబిటి పార్టీలు హోరాహోరీగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చాయి.బిఆర్ఎస్ ఎంఐఎంతో స్నేహ పూర ్వకంగా ఎన్నికల బరిలో ఉన్నందున పాతనగరంలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే ఎన్నికల ప్రచారానికి పరిమితం అయ్యింది.ప్రచారం చివరి రోజున ఎంఐఎం పాతబస్తీ కిల్వత్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఎంఐఎం పార్టీ అధినేత,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ,ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు. చార్మినార్,యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట,బహదూర్‌పుర, కార్వాన్,మలక్ పేట్, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్,నాంపల్లి నియోజకవర్గాలలో ఎంఐ ఎం పోటీ చేస్తున్నది. చార్మినార్‌నుంచి చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ తనయుడు డాక్టర్ నూరుద్దీన్ పోటీ చేస్తారని చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది.ఊహించని విధంగా చార్మినార్ నుంచి మాజీ మేయర్ మీర్ జుల్ఫికర్ అలీని,మరో మాజీ మేయర్ మాజీద్ హుస్సేన్‌ను నాంపల్లి నియోజకవర్గం నుంచి పార్టీ బరిలోకి దింపింది.మూడు సార్లు కార్పొరేటర్‌గా విజయం సాధించిన మహ్మద్ ముబీన్‌కు బహదూర్‌పుర నియోజకవర్గం టిక్కెట్ కేటాయించింది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగిన అక్బరుద్దీన్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఆరవ సారి ఎన్నికల బరిలో ఉన్నారు.పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ సుడిగాలిలా పాతబస్తీ లో పర్యటించి పార్టీ అభ్యర్థుల విజయం కోసం జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు.

**యాకుత్‌పురలో ఎంఐఎం,బిఆర్ఎస్,ఎంబిటి,బిజెపిల మధ్య తీవ్రమైన పోటీ**

నాంపల్లి నియోజకవర్గం శాసన సభ్యులుగా రెండు సార్లు విజయం సాధించిన మెహరాజ్ హుస్సేన్ ప్రస్తుత ఎన్నికల్లో యాకుత్‌పుర నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్నారు.

# గ్రేటర్‌లో గెలుపెవరిదో..?

**ఈసారి అన్నిస్థానాల్లో హోరాహోరీగా పోరు ✪ పలు నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ**



హైదరాబాద్,నవంబర్ 28,ప్రభాతవార్త: రాజధాని హైదరాబాద్,పరిసర ప్రాంతాల్లో ఎన్నికల రాజకీయం రంజుగా మారింది. . గెలుపు ఖాయమనుకున్న నియోజకవర్గాల్లో కూడా పోరు అనూహ్యంగా రసవత్తరంగా మారుతుంది. మెజార్టీ నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొన్న నేపథ్యంలో ఎన్నిక ఉత్కంఠ రేపుతుంది.రోజుకో రకంగా సమీకరణాలు మారడం, అగ్రనేతల ప్రచారంతో చాలా నియోజకవర్గాల్లో పరిస్థితులు తారుమారయ్యాయి. ప్రాంతీయ సామాజిక, సమీకరణాలతో పాటు బస్తీలు గెలుపు ఓటములను ప్రభావింతం చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయా వర్గాల ఓట్లే లక్ష్యంగా అభ్యర్థులు వ్యూహాలతో ముందుకెళ్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర రాజకీయాల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాం తాలు అత్యంత కీలకం. నాలుగో వంతుకుపైగా స్థానాలు ఒక్కడే ఉన్నాయి. ఇక్కడి గెలుపు ఓటములు రాష్ట్రఫలితాలను నిర్దేశిస్థాయనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో రాజధాని పరిసర ప్రాంతల్లో రాజకీయం మరింత ఆసక్తిగా మారింది. కొన్ని నియోజకవర్గాలు మినహాయిస్తే మెజార్టీ నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. మరికొన్ని చోట్ల చతుర్ముఖ పోటీ కూడా ఉంది. విభిన్న ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజలు ఉన్న ఈప్రాంతంలో ఓటరు తీర్పు ఎలా ఉంటుందని ఆసక్తికరంగా మూరింది.

గోషామహాల్‌లో బిజెపి, బిఆర్ఎస్ మధ్యపోటీ హోరాహోరిగా ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజాసింగ్, బిఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ మధ్యపోటీ ఉంది. అంబర్‌పేట్‌లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్య కాలేరు వెంకటేష్, బిజెపి నుంచి మాజీ మంత్రి కృష్ణయాదవ్, కాంగ్రెస్ తరపున రోహిణ్‌రెడ్డి పోటీలో ఉన్నారు. ఖైరతాబాద్‌లోనూ త్రిముఖ పోటీ నెలకొంది. బిఆర్ఎస్ అభ్యర్థి దానంనాగేందర్, కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డి మధ్య పోటీ తీవ్రంగా ఉంది. బిజెపి తరపున మాజీ ఎమ్మెల్యే చింతల రాం చంద్రారెడ్డి కూడా ప్రజల్లో విస్త్రతంగా వెళ్తున్నారు. అలాగే జూబ్లీహిల్స్‌లోనూ చతుర్ముఖ పోటీ ఉంది. బిఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, కాంగ్రెస్‌నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ,మజ్లిస్ నుంచి ఫరాజుద్దీన్, బిజెపి అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి పోటీలో ఉన్నారు. అలాగే సనత్‌నగర్ నియోజకవర్గంలోనూ త్రిముఖ పోటీ నెలకొంది. బిఆర్ఎస్ నుంచి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మరోమారు బరిలో దిగగా ..కాంగ్రెస్‌నుంచి కోట నీలిమ,బిజెపి నుంచి మర్రి శశిధర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. సికింద్రాబాద్ నుంచి డిప్యూటీ స్పీకర్ పద్మారావు, బిఆర్ఎస్ తరపున పోటీలో ఉండగా.. కాంగ్రెస్ నుంచి ఆదం సంతోష్‌కుమార్, బిజెపి అభ్యర్థిగా మేకల సారంగపాణి పోటీ చేస్తున్నారు. అలాగే కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, కాంగ్రెస్ అభ్యర్థిగా గద్దర్ కూతురు వెన్నెల, బిజెపి నుంచి శ్రీగణేష్ పోటీలో ఉన్నారు.

**ఎల్బీనగర్‌లో త్రిముఖ పోరు ఉన్నా...**

బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు సుధీర్‌రెడ్డి, మధు యాష్కీగౌడ్ మధ్య పోరు రసవత్తరంగా మారింది. బిజెపి అభ్యర్థి సామరంగారెడ్డి కూడా ప్రజల్లోకి విస్త్రతంగా వెళ్తున్నారు. ఈనియోజకవర్గంలోని బిజెపికి అత్యధిక కార్పొరెటర్‌స్థానాలు ఉన్నాయి. అలాగే మహేశ్వరంలోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్, కాంగ్రెస్ అభ్యర్థి కిచ్నెన్న గారి లక్ష్మారెడ్డి మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఇంబ్రహీంపట్నంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులు మల్‌రెడ్డిరంగారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మధ్య ముఖాముఖి పోరు నెలకొంది. ఇక్కడ సిపిఎం, బిజెపి అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నారు. రాజేంద్రనగర్‌లో చతుర్ముఖ పోరు నెలకొంది. బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్, బిజెపి అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డి, మజ్లిస్ అభ్యర్థి స్వామియాదవ్ బరిలో ఉన్నారు.

శేరిలింగంపల్లిలో త్రిముఖ పోటీ ఉంది. బిఆర్ఎస్అభ్యర్థి సిట్టింగ్ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌తోపాటు బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ హోరాపోరీగా పోటీపడుతున్నారు. కూకట్‌పల్లి నుంచి మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ మధ్య పోటీ నెలకొంది. జనసేన తరపున ప్రేమ్ కుమార్ బరిలో ఉన్నారు. పటాన్‌చెర్వులో బిఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపి మధ్య త్రిముఖ పోరు నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మహిపాల్‌ంరెడ్డి బిఆర్ఎస్ నుంచి ఎపోటీ ఉండగా ..కాంగ్రెస్ అభ్యర్థిగా కాటా శ్రీనివాస్‌గౌడ్, బిజెపి తరపున మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ బరిలో ఉన్నారు. బిఎస్పీ తరపున నీలం మధు ముదిరాజ్ పోటీలో ఉన్నారు.

కుత్బుల్లాపూర్‌లోనూ మూడుపార్టీల మధ్యహోరాహోరి పోరు నెలకొంది. బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్, కాంగ్రెస్ తరపున కొలను హన్మంతరెడ్డి, బిజెపి అభ్యర్థిగా కూనశ్రీశైలం గౌడ్ బరిలోఉన్నారు. మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు, బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి రామచందర్ రావు తలపడుతున్నారు. ఉప్పల్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్‌నుంచి పరమేశ్వర్‌రెడ్డి, బిజెపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ పోటీలో ఉన్నారు.

**పాతబస్తీలో..**

పాతబస్తీలో మజ్లిస్‌కు బాగా పట్టుంది. చార్మినార్, యాకుత్‌పురా, నాంపల్లి, బహదూర్‌పురాలో మజ్లిస్ అభ్యర్థులను మార్చింది. ప్రస్తుతం ప్రాతినిథ్యం వహిస్తున్న ఏడుస్థానాల్లో మూడు చోట్ల ఆపార్టీకి గట్టిపోటీ ఎదురవుతుంది. నాంపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్ నుంచి పోటీ బాగా ఉండగా..యాకుత్‌పురాలో ఎంబిటి అభ్యర్థి ఆమ్జేద్ ఉల్లాఖాన్ బరిలో ఉండటం సవాల్‌గా మారింది. మలక్‌పేట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్‌కు ధీటుగా ప్రజల్లోకి వెళ్తున్నారు.

## ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధిని చూసి భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



బోయిన్‌పల్లిలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబరు 28 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన అభివృద్ధి పనుల్ని చూసి కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర ్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలోచించి ఓటు వేసి తెలంగాణను కాపాడుకుందామని కృష్ణారావు కోరారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలువాలని ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్న కాంగ్రెస్, జనసేనల అభ్యర్థులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. తనను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో అభివృద్ధి చేశానని, తిరిగి మూడవ సారి గెలిపిస్తే అపరిష్కృతంగా ఉన్న ప్రధాన సమస్యల్ని పరిష్కరిస్తాననన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని ఈ పదేళ్ళ కాలంలో జరిగిన అభివృద్ధిని గమనించి తిరిగి ముఖ్యమంత్రి కెసిఆర్‌కి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రలతోపాటు మతసామరస్యాన్ని కాపాడుతూ హిందూ, ముస్లీం అనే భేదం లేకుండా అన్నదమ్ముల వలే జీవిస్తున్నామని, తిరిగి మళ్ళీ ఇదే ప్రశాంతమైన జీవనం కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకువచ్చి కూకట్‌పల్లి నియోజవర్గాన్ని ఇంకా అభివృద్ధి బాటలోకి తీసుకెళ్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

## 30న అలర్జీ ఇమ్యునో థెరఫీపై వర్క్‌షాప్

హైదరాబాద్,నవంబర్ 28,ప్రభాతవార్త: నేషనల్ పల్మనాలజీ కాంగ్రెస్ -అలర్జీ ఫ్రీఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ,అంతర్జాతీయ స్థాయి నిపుణుల కలయికతో నాప్‌కాన్ 2023 పేరుతో అలర్జీ ఇమ్యునోథెరఫీపై వర్క్‌షాప్‌ను ఈనెల 30 (గురువారం )అమీర్‌పేట్‌లోని ఆస్టర్‌ప్రైమ్ ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈవర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 100మంది వైద్యులకు అంతర్జాతీయ నిపుణులచే శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీనికి ప్రపంచ ప్రఖ్యాత అలర్జీ నిపుణులు డా.పికే వేదాంతం, డా.రాజ్‌కుమార్, డా.పాల్‌వైటేకర్, డా.వినయ మెహతాలతోపాటు, డా.కిరణ్ విగాడ్సే, డా.సుబ్రమణియన్ నటరాజన్, డా.పూనమ్, డా.వ్యాకరణం నాగేశ్వర్‌లు లాంటి నిపుణులు హాజరవుతారన్నారు.

## పోలింగ్ సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**జాయింట్ కమిషనర్ మంగతాయారు**




హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త : ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జాయింట్ కమిషనర్ మంగతాయారు తెలిపారు. మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ మంగతాయారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్‌లో ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు సహాయ అధికారులు ఉంటారని తెలిపారు. పిఓ డైరీ, ఫారం 17ఏ, 17సి పరిశీలించిన నమోదు చేయాలన్నారు. పిఓల వద్ద సంబంధిత పోలింగ్ స్టేషన్ ఓటర్ల జాబితా, ఏఎస్‌డి లిస్ట్ కలిగి ఉండాలన్నారు. ఉదయం 5.30గంటలకే పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోల్‌ను నిర్వహించాలన్నారు. 50 ఓట్లను వేసి వాటిని సిఆర్‌సి ద్వారా క్లియర్ చేయాలన్నారు. ఈ సందర్భంగా వివి ప్యాట్ స్లిప్‌లను భద్రపరచాలన్నారు. పోలింగ్ రోజు ఓటర్లు ఎపిక్ కార్డులతో పాటు భారత ఎన్నికల సంఘం సూచించిన ద్వారా ఓటు వేయవచ్చునన్నారు. ఆధార్‌కార్డు, పోస్టు ఆఫీసు, బ్యాంకు జారీచేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సురెన్సు స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు ఆర్‌జిఐ ద్వారా జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఇండియన్ పాసుపోర్టు, ఫోటోతో కూడి ఫించనన మాంజూరు డ్యాకుమెంట్, ఫోటోతో కూడిన కేంద్ర, రాష్ట్రప్రభుత్వం పిఎస్‌యు, పబ్లిక్ లిమిటెండ్ కంపెనీ ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంఎల్ఏ, ఎంపి, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికార గుర్తింపు పత్రం, దివ్యాంగుల గుర్తింపు కార్డు ఏదైనా ఒక గుర్తింపు కార్డులను వెంట తీసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు . చెక్ లిస్టు ఆధారంగా క్రమపద్ధతిలో విధులను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో విజయలక్ష్మి, మణిపాల్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేయండి.. సంక్షేమ సర్కారును ఆశీర్వదించండి

**రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్**

**ప్రజల అండదండలతో**

**అఖండ మెజారిటీతో గెలుస్తున్నా**



రాజేంద్రనగర్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు మంగళ హారతులిస్తున్న మహిళలు

నార్సింగి, నవంబర్ 28 ప్రభాతవార్త : కారు గుర్తుకు ఓటేయండి... సబ్బండ వర్గాల సంక్షేమ సర్కారును ఆశీర్వదించండి.. అంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి తొలుకంటి ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం చివరి ప్రచార ఘట్టంను వందలాది మంది కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ, రోడ్‌షోలను నిర్వహించారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలని... సంక్షేమ సర్కారు కొనసాగాలని... రాజేంద్రనగర్ గడ్డ-ప్రకాశ్‌గౌడ్ అడ్డా... అని కార్యకర్తలు జోరుగా నినదించారు. మహిళలు మంగళ హారతులతో ప్రకాశ్‌గౌడ్‌కు ఆహ్వానం పలికారు. యువకులు భారీ గజమాలలు వేసి సంబరపడ్డారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ 15.ఏళ్లుగా రాజేంద్రనగర్‌లో నేను చేసిన అభివృద్ధిని చూసి నాకు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. నేను తొలిసారిగా ఎమ్మెల్యే అయినప్పుడు గ్రామాలలో కనీస మౌళిక వసతులైన డ్రైనేజి, వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, తాగునీటి సరఫరా వ్యవస్థలు లేక ప్రజలు అల్లాడుతుండే వారన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని తిరిగి, వారి ప్రధాన సమస్యలు తెలుసుకొని ప్రణాలిక బద్దంగా అభివృద్ధి చేశానని తెలిపారు. కుగ్రామాలన్నీ నేడు హైటెక్‌సిటీకి ధీటుగా అభివృద్ధి చెందడం వెనుకాల నా శ్రమ, చెమట దాగున్నాయన్నారు. ఎవరెన్ని విధాలుగా విమర్శించినా, ఆరోపణలు చేసినా నేను స్పందించలేదని, నా పనితీరు తోనే సమాధానం చెప్పానని ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. పళ్లుకాసిన చెట్టుకే రాళ్ల దెబ్బలు అన్న చందం గా, పని చేసిన నాపైనే అసత్య ఆరోపణలు చేస్తుంటారని, అది సహజమని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు చాలా విజ్ఞులని, ఎవరు ఏమి చేశారో? ఎవరికి అధికారంను ఇస్తే భవిష్య త్తు బాగుంటుందో? వారికే విలువైన ఓట్లువేసి గెలిపించుకుంటారన్నారు. డబ్బుల మూటలతో, అహంకారపు మాటలతో అధికారం చేజిక్కించుకో వడం కల్ల అని, ప్రజలు గంటల వ్యవధిలోనే తెలుస్తారన్నారు.

## అభివృద్ధి చేశాను ఆదరించండి: పద్మారావు గౌడ్



కార్పొరేటర్ హేమతో పాటు బైక్‌పై ర్యాలీలో పాల్గొన్న పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 28 ప్రభాతవార్తః సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చి ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు వారి అవసరాలను నిరంతరం తీర్చుతున్నామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజవర్గంలో ఎన్నికల ప్రచార కార్యాక్రమంలో భాగంగా మంగళవారం వివిధ ప్రాంతాల్లో కార్పొరేటర్‌లు, నేతల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీలు జరిగాయి. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతరెడ్డి, కార్పొరేటర్‌లు సామలహేమ, శైలజ. సునీత, ప్రసన్నలక్ష్మీ, నేతలు కిషోర్‌కుమార్ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర గౌడ్, కరాటే రాజులతో పాటు పెద్దయెత్తున నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామలహేమతో పాటు ద్విచక్ర వాహనంపై కూర్చొని వీధులు, ప్రధానరోడ్లపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రా బాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 50 సంవత్సరాల్లో చేపట్టని ఎన్నో పనులను కేవలం పదేళ్ళ వ్యవధిలోనే చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం, మున్సిపల్ మంత్రి కేటీఆర్ ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపామన్నారు. కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిపామని, కారు గుర్తుకు ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మూడోసారి విజయం సాధిస్తా..

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



భారీ ర్యాలీ నిర్వహిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, నవంబర్ 28 ప్రభాతవార్తః సనత్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుండి భారీ మెజార్టీతో మూడోసారి విజయం సాధిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. పద్మారావునగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ ర్యాలీ ముషీరాబాద్ చౌరస్తా, కృష్ణానగర్ కాలనీ, గాంధీనగర్ పోలీస్‌స్టేషన్, జబ్బర్ కాంప్లెక్స్, సిటీలైట్ హోటల్, మోండామార్కెట్, మహం కాళి టెంపుల్, మినిస్టర్ రోడ్, రసూల్‌పురా, పాటి గడ్డ, ప్రకాశ్‌నగర్, బేగం పేట్, గ్రీన్‌పార్క్ హోటల్, కనకదుర్గా టెంపుల్, సత్యం థియేటర్, ఎస్ఆర్‌నగర్ కమ్యూనిటీహాల్, బల్కంపేట్ టెంపుల్, ఫతేనగర్ ఫ్లైఓవర్, సనత్‌నగర్ బస్టాప్, జెక్ కాలనీ వరకు ర్యాలీ కొనసాగింది. మంత్రి తలసాని ఓపెన్ టాప్ ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తుండగా ప్రజలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రజలకు సేవలు చేస్తున్నానని తెలిపారు. వారి అవసారాలను తీర్చుతూ నిరంతరం అందుబాటులో ఉన్నానని చెప్పారు. కనీస వసరాలు తీర్చడంలో ఎలాంటి ఆలస్యం చేయకుండా అర్ధరాత్రి కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నాన న్నారు. తన సేవలను గుర్తించి కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## సందేశాత్మకం రాకుమారి స్వయంవరం జానపద నాటకం



రవీంద్రభారతి, నవంబరు 28 ప్రభాతవార్త : నిష్కలషమైన ప్రేమకు విలువ, విజయవంతమవుతుందనే సందేశాన్నందిస్తూ రాకుమారి స్వయంవరం జానపద నాటక ప్రదర్శన రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సాగింది. ప్రతీనెలా నాటకం-ప్రేక్షకుడుకి వినోదం, నటుడికి ఆనందమనే నినాదంతో రసరంజని, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నాటక ప్రదర్శనల్లో భాగంగా శ్రీవెంకటేశ్వర సురభి థియేటర్, సురభి జయచంద్రవర్మ బృందంచే నెల్లూరు సుబ్బు రచన, సురభి జయచంద్రవర్మ సంగీతం, కథ, దర్శకత్వంలో, ఆర్.హరికవర్మ నిర్వహణలో రూపొందిన రాకుమారి స్వయంవరం జానపద నాటకం ప్రేక్షకుల హృదయాలను తట్టిలేపిం ది.

## భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క విద్యార్థి చదవాలి

చిక్కడపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త: విద్యార్థులు ప్రతినిత్యం భారతరాజ్యాంగాన్ని చదవడం నేర్చుకోవాలని ఎన్‌సిసి లెఫ్టినెంట్ కిరణ్‌కుమార్, సిటీఓ ఆఫీసర్ వెంకటేష్, డాక్టర్ విజేందర్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాగ్‌లింగంపల్లిలోని కాకా అంబేద్కర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ లా కళాశాల ప్రిన్సిపాల్ సుజన, డైరెక్టర్ డాక్టర్ రిషికాంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఎన్‌సిసి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు.

## ఓటరుకు ఫొటో గుర్తింపు కార్డు తప్పనిసరి

**12 గుర్తింపు కార్డుల్లో ఒకటి చూపి ఓటు వేయొచ్చు**

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 28, ప్రభాతవార్త :** రేపు జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు భారత ఎన్నికల సంఘం ఆమోదించిన 12 రకాల కార్డుల్లో ఏదో ఒకదానిని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు. ఓటరు తీసుకొచ్చిన కార్డులో యజమాని చిత్రం, పేరు, ఓటరు జాబితాతో సరిపోల్చి ఓటు వేసేందుకు సిబ్బంది అనుమతి ఇస్తారన్నారు. ఓటరు జాబితాలో పేరు నమోదైతే గుర్తింపుకార్డుతో ఓటు వేయవచ్చు నన్నారు. ప్రత్యామ్నాయ కార్డులు ఈవిధంగా ఉండాలని వివరించారు. ఆధార్, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు, కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, ఆర్‌జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పింఛను మంజూరు పత్రం, ఫోటోఉన్న ప్రభుత్వరంగ, లిమిటెడ్‌సంస్థల ఉద్యోగి గుర్తింపుకార్డు, ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలకు జారీ చేసే గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్, దివ్యాంగుల గుర్తింపు కార్డు, బ్యాంకు పాసు పుస్తకం లేదా తపాలాశాఖ ఖాతా పాసు పుస్తకం లాంటివి ఉండాలని అధికారులు తెలిపారు.

## సురంగల్‌లో భారీ ఎత్తున కాంగ్రెస్ ర్యాలీ

**మొయినాబాద్, నవంబర్ 28 (ప్రభాతవార్త):** మండలంలోని సురంగల్‌లో ఎన్నికల ప్రచార చివరి రోజు మంగళవారం భారీ ఎత్తున కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఊరు ఊరంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకూ తీసుకెళ్లి వివరించారు. ఈ సందర్భంగా సురంగల్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి యాదయ్య మొయినాబాద్ మండలానికి చేవెళ్ల నియోజకవర్గం సురంగల్ గ్రామానికి చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ రాజ్యం వస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఖచ్చితంగా కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్‌రెడ్డి, గడ్డం వెంకటరెడ్డి వర్గం నాయకులు ఉప్పరి మధు, వరల్డ్ మెంబర్లు కొత్తపల్లి విక్రమ్‌రెడ్డి, ఎండి షఫీ, గ్రామ నాయకులు ఎలుగని సురేష్‌గౌడ్, మంగలి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సురంగల్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

## ఓట్ల కోసం పార్టీల పాట్లు..అభ్యర్థుల ఫీట్లు

**-ఖర్చులు భరిస్తాం...వచ్చి ఓటేయండి**

**-వలస ఓట్లు అభ్యర్థులకు కలిసొచ్చేనా?**

**పాపన్నపేట, నవంబరు 28, ప్రభాతవార్త:** హలో అన్నా బాగున్నావా.. ఒదినమ్మ, పిల్లలు ఎలాగున్నారు... అంటూ పార్టీల నాయకులు ఓట్ల కోసం పాట్లు పడుతున్నారు. పట్నం నుంచి ఊరికి వచ్చి పోయేందుకు అయ్యే ఖర్చులు మేమే భరిస్తాం... వచ్చి ఓట్లు వేయాలంటూ వలస ఓటర్లకు ఫోన్లు చేసి ప్రాధేయపడుతున్నారు. ఎన్నికల పోలింగ్‌కు 24 గంటలే సమయం ఉండటంతో ఎవరికి వారు ఓట్లను పొందేందుకు తమ వ్యూహాలకు పదునుపెడుతూ నిరంతరం శ్రమిస్తున్నారు నాయకులు. ఈ పాటికే గ్రామాలకు చేరుకున్న ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నాయకులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయని చెప్పడం అతిశయక్తి కాదు. వలస ఓటర్ల ప్రసన్నం కోసం పార్టీల నాయకులు ఎవరికి వారు తమవంతు ప్రయత్నాలు చేయడంలో నిమఘ్నమయ్యారు. వలస ఓటర్లకు వారి వారి సన్నిహితులతో (పార్టీల కార్యకర్తలు) ఫోన్లు చేయిస్తూ ప్రసన్నం చేసుకుంటున్నారు. మెదక్ నియోజకవర్గంలో ఆయా ప్రాంతాలలో వలసబాట పట్టిన ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉంటారు. ఒకదశలో వలస ఓట్లు అభ్యర్థుల గెలుపోటములను నిర్ధారిస్తాయని చెప్పవచ్చు.నియోజకవర్గం నుంచి అధికంగా ఆర్మూర్ ప్రాంతంలోని గొదురు, భాగ్యనగరం, షోలాపూర్ తదితర ప్రాంతాల్లో ఉంటున్నారు. వలస ఓటర్లు గ్రామాలకు వచ్చి ఓట్లు వేసేందుకు వస్తారు అని తెలిసినా తమ పార్టీ అభ్యర్థికి వేస్తారో లేదో అన్న అనుమానాలతో పార్టీల నాయకులు సతమతమవుతున్నట్లు తెలుస్తోంది.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్‌కుమార్**



ప్రచారంలో హోటల్‌లో దోశ వేస్తున్న ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** గడిచిన తొమ్మిదేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదించాలని బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా నుండి మార్కెట్‌యార్డు వరకు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. 2014లో మొదటిసారి ఎమ్మెల్యే అయిన నాటి పరిస్థితులలతోపాటు ఇప్పటివరకు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో మళ్లీ అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి హుస్నాబాద్‌గడ్డపై మరోసారి గులాబి జెండా ఎగరవేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవిరవీందర్, పెరుక భాగ్యరెడ్డి, గోవింద రవి, బొల్లి కల్పన శ్రీనివాస్, మిర్యాల రమేష్, వాల సుప్రజ నవీన్‌రావు, ఎఎంసి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, పార్టీ పట్టణ అధ్యక్షులు వాహబ్ అన్వర్, మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, యువ నాయకులు కామిరెడ్డి క్రాంతిరెడ్డి, గందె చిరంజీవి, సతీష్, మహ్మద్ ఇంతియాజ్, జగ్జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ వాసులు నాటిన మొక్కను.. ఆదరించి గెలిపించండి

**-బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి**



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజలు నాటిన మొక్కను, ప్రతిఎన్నికల్లో ఆడబిడ్డగా ఆదరిస్తూ గెలిపిస్తున్నారని, ఈ ఎన్నికల్లోనూ ఓటువేసిగెలిపించాలని మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్ పట్టణంలో మంగళవారం కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ తనపక్క జనబలం ఉందని, మైనంపల్లికి ధనబలం ఉందని, కాంగ్రెస్ పార్టీ వద్ద డబ్బులు తీసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆడబిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని, మెదక్‌ను ముందంజలో నడిపిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మెదక్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్లు రాగి వనజ, కళ్యాణి, కిషోర్, విశ్వం, మామిళ్ల ఆంజనేయులు, లక్ష్మీనారాయణగౌడ్, వసంతరాజు, సమీయోద్దీన్, బట్టి లలిత, జయక్క, యశోద, నాయకులు కృష్ణాగౌడ్, రాగి అశోక్, మధుసూదన్‌రావు, లింగారెడ్డి, దుర్గాప్రసాద్, మధు, చింతల నర్సింలు, కొండా శ్రీనివాస్, ఉమర్, జుబేర్ పాల్గొన్నారు.

### ముగిసిన ఎన్నికల ప్రచారం..

**వెల్దుర్తి, నవంబర్ 28 ప్రభాతవార్త:** వారం పది రోజుల నుండి అభ్యర్థులు, చైతన్య రథాలు, నాయకులు, కార్యకర్తలతో బిజీ బిజీగా మైక్ సౌండ్స్‌తో ప్రచార హోరు కొనసాగింది. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ప్రచారానికి సమయం ఉండటంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉమ్మడి మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, బీజేపీ అభ్యర్థి మురళీ యాదవ్‌ల తరపున భారీగా ప్రచారాలు నిర్వహించారు. 30న జరిగే పోలింగ్‌కు కొద్ది సమయమే ఉండటంతో నాయకులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు.

### మూగబోయిన మైకులు..

**కొల్చారం, నవంబర్ 28 ప్రభాతవార్త:**

మూడు వారాల నుండి నిత్యం వినిపించిన మైకులు ఒక్కసారిగా మూగబోయాయి. మంగళవారం సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారానికి తెర పడింది. దీంతో నిత్యం మండలంలో వివిధ పార్టీల అభ్యర్థులు, వారి చైతన్య రథాలు, నాయకులు, కార్యకర్తలు, ర్యాలీలతో జోరుగా సాగిన ప్రచారం ముగిసింది. నవంబర్ 30న జరిగే పోలింగ్‌కు కొద్ది సమయమే ఉండటంతో నాయకులు క్షేత్రస్థాయిలో వినూత్న ప్రచారాలకు తెర లేపారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్**

**కొడంగల్ నవంబర్ 28ప్రభాతవార్త**

ప్రతి ఓటరు తమ ఓటరు ఐడెంటీ కార్డు లేదా ఈసీఐ గుర్తించబడిన ఏదైనా ఐడీ కార్డుతో ఓటు హక్కును వినియోగించుకోవాలని కొడంగల్ అసెంబ్లీ-72 ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగా ్యనాయక్ తెలిపారు.ఈనెల 30న జరుగునున్న కొడంగల్ అసెంబ్లీ ఎన్నికలకు సంభందించి వివరాలను వెల్లడించారు .తెలంగాణ రాష్ట్ర సాధారణ-2023ను పురస్కరించు కొని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 275 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 275 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,36,625 మంది సాధారణ ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,17,303 మహిళా ఓటర్లు 1,19,310తో పాటు ఇతరులు 12 మంది ఉన్నట్లు తెలిపాఉ.అలాగే 164 సర్వీసు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు.72 అసెంబ్లీ నియోజకవర్గం నందు మొత్తం 13 మంది అభ్యర్దులు పోటీలో ఉన్నట్లు చెప్పారు.వికలాంగులు,వయోవృద్దులకు ఇంటి నుంచి ఓటు వేసేందుకు సదుపాయం కల్పించినట్లు తెలిపారు.అలాగే ఎన్నికల్లో పాల్గొననున్న మొత్తం సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు నాలుగు కేంద్రాల యందు సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.కాగా కొడంగల్ అసెంబ్లీ ఎన్నికలకు సంభదించి 29 మంది సెక్టార్ అధికారులను నియమించినట్లు తెలిపారు. అలాగే 1300 ప్రిసైడింగ్,అసిస్టేంట్ ప్రైడింగ్ అధికారులు,అదనపు అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు.డిస్ట్రిబూ ్యషన్(పంపిణీ),రిసెప్షన్(స్వీకరణ) కేంద్రాలను కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందులో 200 మంది సిబ్బంది పాల్గొననున్నట్లు చెప్పారు.అలాగే 6 ప్లాయింగ్ స్కాడ్ బృంధాలతో పాటు 4 స్టాటిక్ సర్వేలేన్సు బృంధాలు 24 గంటలు నియోజకవర్గంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు.మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ మానిటరింగ్ చేసేందుకు ప్రతి మండలంలో ఒక్కో టీంను నియోజకవర్గంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.146 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 90 పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్‌లను నియమించడం జరిగిందన్నారు.అలాగే 76 పోలింగ్ కేంద్రాల బయట వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ నియోజకవర్గంలో ఎన్నికల సబ్బందిని తరలించేందుకు 36 బస్సులతో పాటు ఇతరాత్ర వాహనాల ద్వారా రవాణా సౌకర్యం కల్పించినట్లు వివరించారు.అలాగే ఈ వాహనాలన్నింటికి జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 12 మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు 5 మహిళా,5 మోడల్,1 యూత్,1 వికలాంగుల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నియోజకవర్గంలో వికలాంగులైన ఓటర్లకు వీల్ చైర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈనెల 30 పోలింగ్ నిర్వహణకు సంభందించి బుధవారం ఉదయం 8 గంటలకు కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవీఎం,మెటీరియల్‌ను పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆర్‌ఓ లింగ్యానాయక్ తెలిపారు.ఈనెల 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్‌లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# జిల్లాలో 1609 పోలింగ్ కేంద్రాలు

**-13లక్షల 93వేల 711 మంది ఓటర్లు**
**-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 28, ప్రభాతవార్త:**

జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో శాసనసభ ఎన్నిక లను పురస్కరించుకుని 1609 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ సమావేశ మంది రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి, డిఆర్‌ఓ నగేష్‌తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 5 శాసన సభ నియోజకవర్గాల్లో 13లక్షల 93వేల 711 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఓటు హక్కుగల ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.389 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామన్నారు. శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రశాంతంగా ఎన్నికల ముగిసేలా తగు చర్యలు తీసుకున్నామన్నారు.ఎన్నికల సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. అవసరమైన పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్స్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు పోలీసు సిబ్బందితో పాటు అదనపు బలగాలు జిల్లాకు వచ్చ ఉన్నాయన్నారు. షాడోటీంలు, టాస్క్ ఫోర్స్ బృందాలు సిద్దంగా ఉన్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 5,100 మందిని ఈ పాటికే బైండోవర్ చేశామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు పోలీసులకు తమ వంతు సహకరించాలని ఎస్‌పి చెన్నూరి రూపేష్ సూచించారు.



### 30న వేతనంలో కూడిన సెలవు : జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డిమున్సి పాలిటీ,నవంబరు 28,ప్రభాతవార్త:**

శాసనసభ ఎన్నికలను పురష్కరించుకుని ఈ నెల 30వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంతోకూడిన సెలవు రోజుగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. 30న ప్రభు త్వం, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనం లో కూడిన సెలవురోజుగా ప్రకటించిందని, ప్రతి ఒక్క ఓటరు తన ఓటును విధిగా వినియోగించుకో వాలని సూచించారు.

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు, ప్రభుత్వసంస్థలకు ఈనెల 29,30వ తేదీలలో సెలవు ఉంటుందని కలెక్టర్ ప్రకటించారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

- ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైంది
- ఎవరైనా వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శి

**మెదక్ అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త:**

శాంతి భద్రతల పరిరక్షణకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామని, ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైందని, ఎవరైనా వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శి అన్నారు. మంగళవారం మెదక్ డీఎస్పీ ఫణీంద్ర ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో కేంద్ర బలగాల బృందంతో కలిసి కవాతు నిర్వహించారు. అలాగే తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో కేంద్ర బలగాల బృందంతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిణిప్రియదర్శి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైందని, ఎవరైనా వ్యతిరేఖ చర్యలకు పాల్పడితే చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కాగా అమలు చేస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటి ఉన్నారని నమ్మకం కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా, శాంతి భద్రతలకు విఘాతం కలిగి పరిస్థితులు ఏర్పడినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజలకు నిరంతరం వారి వెన్నంటి ఉంటారన్న భరోసా కల్పించడం లక్ష్యంగా పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యనరకమంలో మెదక్ పట్టణ సీఐ వెంకట్, పట్టణ ఎస్ఐ పోచయ్య, నర్సాపూర్ సీఐ షేక్‌లాల్ మదర్, నర్సాపూర్ ఎస్ఐ కుమార్, కేంద్ర బలగాలు, రెండు పట్టణాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కేంద్ర బలగాల బృందంతో కవాతునిర్వహిస్తున్న దృశ్యం

# నా జీవితం ప్రజా సేవకే అంకితం

**-చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీం భరత్ పిలుపు**

**చేవెళ్ళ నవంబర్ 28, ప్రభాతవార్త :**

నా జీవతం ప్రజా సేవవే అంకితమని, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అడవుల్లో ఉండి ఉద్యమం చేశానని, రాష్ట్రంలో కెజిఆర్ చేవెళ్లలో బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య కుటుంబ పాలనకు చమరగీతం కాపాడాలని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. మంగళవారం చేవెళ్ల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి, జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. చేవెళ్ల గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేశారు. అనంతరం రచ్చబండ దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, ప్రజల తరపున సమస్యలను నిరంతరం పరిష్కరించేందుకు నిరంతరం పనిచేస్తామన్నారు. రాష్ట్రంలో కెసిఆర్, చేవెళ్లలో యాదయ్య కటుంబపాలనలో ఆరాచకాలు చేస్తూ ప్రజలను దోచ కుతింటున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు వెంకటస్వామి, చింపుల సత్యనారాయణరెడ్డి,చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా నాయకులు ఆగిరెడ్డి, పడాల రాములు, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు మదుసూదన్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపిటిసిలు నర్సింహరెడ్డి, పెంటయ్యగౌడ్, ఉప సర్పంచ్ గంగియాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, యువజన నాయకులు గుడిపల్లి పెంటారెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మం డల మహిళ అధ్యక్షురాలు దేవర సమత, ప్రధాన కార్యదర్శి గోనే సరిత, యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండారు వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి,సిపిఐ నాయకుల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



రచ్చబండ దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్

**షాబాద్ మండలంలో :** కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి కానుకగా ఇద్దామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ సంతలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, మల్లేష్, టీపీసీసీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి అశ్వక్‌అలీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అశ్విని, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రవీందర్, అక్తర్‌పాషా, పీసరి వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, పెంటారెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదయ్య, నర్సింలు,చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, జాకీర్‌హుసెన్, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్, భార్గవరామ్, చిన్నయ్య, రవీందర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, రషీద్‌పటేల్, బుడ్డయ్య, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, వెంకటేష్, రఘు, మాజీ సర్పంచులు చెన్నయ్య, యాదగిరి, బుచ్చయ్య, సత్యనారాయణ, రవీందర్‌నాయక్, రవి, పెంటయ్య, ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నాయకులు ర్యాలీ



శివారెడ్డిగూడలో కాంగ్రెస్‌పార్టీ ర్యాలీలో పాల్గొన్న ఆర్‌బిఎస్ సమన్వయకర్త అంజిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్

**ఘట్‌కేసర్, నవంబర్ 28, ప్రభాతవార్త:**

మేడ్చల్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ, మారుతీనగర్, అంబేద్కర్‌నగర్, రాంనగర్, సాయినగర్, బుగ్గనగర్‌లో మంగళవారం ఇంటింటికి ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో యూత్‌కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు జైకాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. పలు కాలనీల్లో ఓటర్లను కలుసుకొని కాంగ్రెస్ 6 గ్యారెంటీల పథకాలను వివరిస్తూ చేతిగుర్తుకు ఓటు వేసి వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, సొసైటీ మాజీ డైరక్టర్ ఆకిటి నర్సింహ్మారెడ్డి, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, మైనారిటీ సెల్ జిల్లా నాయకులు రహమాన్, ఫారూఖ్, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు బొక 2 సంజీవరెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు సాయిచరణ్‌రెడ్డి, కార్యదర్శి కార్తీక్‌యాదవ్, నాయకులు నర్సింగ్‌రావు, రవీందర్, వీరేందర్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చర్యలు చేపట్టాలి

**-ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరిగా: కలెక్టర్**

**-జిల్లాలో ఓటర్లు 28,19,067**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని దేశాలకంటే యువత ఎక్కువగా ఉన్నారని, రాజకీయ నిర్ణయాధికారం యువతదేదని, చైతన్యవంతులై వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టాలని గుర్తింపు కార్డు ఉంటేనే ఓటు వేయడానికి అనుమతి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డులలో ఎదైనా ఒకదాన్ని పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లాలని ఆయన ఓటర్లకు సూచించారు. ఓటర్ ఎపిక్ కార్డు, ఆధార్, ఎంజిఎన్‌ఆర్ ఉపాధిహామీ కార్డు, బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ (పోటోతో ఉన్నవి) పాస్‌బుక్‌లు, కార్మికమంత్రిత్వశాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్, పాన్ కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం/ ప్రభుత్వసంస్థలు, పబ్లిక్ లిమిటెక్ కంపెనీలు జారీ చేసిన పోటోతో ఉన్న ఫించన్ పత్రం, ఉద్యోగాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థ, పబ్లిక్ లిమిటెక్ కంపెనీలు జారీ చేసిన పోటో గుర్తింపు కార్డు, దివ్యంగుల గుర్తింపుకార్డు, చట్టసభలో సభ్యత్వాన్ని చూపే అధికారిక కార్డులలో ఎద్దైనా ఒక గుర్తింపు కార్డును తీసుకొని పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేయాలన్నారు. మేడ్చల్ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలో మొత్తం 28,19,067 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14,59,629 మంది పురుషులు, 13,59,057 మంది మహిళలు, 381 మంది థర్డ్‌జెండర్‌లు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 841 లోకేషన్స్‌లో 2,439 పోలింగ్ స్టేషన్లు ఉండగా వీటిలో 2,280 అర్బన్ పోలింగ్ స్టేషన్లు, 159 గ్రామీణ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా కలెర్టక్ ఎన్నికల నిర్వహణపై పలు సూచనలు చేశారు.

## ఆదరించండి మహేశ్వరంను మరో కోకాపేటగా మారుస్తా

**-మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబర్ (ప్రభాతవార్త) :** ఆదరించి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని, మహేశ్వరంను మరో కోకాపేటగా మారుస్తానని మహేశ్వరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్లంలో పూర్తిగా అవినీతి పాలన జరిగిందని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పక్కగా అమలు చేసి ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ నెల 30వ తేదిన జరగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించి తెలంగాణను ఇచ్చిన సోనియమ్మకు కాకుగా ఇద్దామని తెలిపారు.

### పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల బృందం కేటాయింపు

**-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 28, ప్రభాతవార్త:** జిల్లాలోని 5 శాసన సభ నియోజకవర్గాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో భాగంగా పోలింగ్ టీంలను (పిఓ, ఏపిఓ, ఓపిఓలు) మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రీయ ద్వారా ఎన్నికల పరిశీలకుల సమక్షంలో పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించామన్నారు.30న జరిగే శాసనసభ ఎన్ని కలకు సంబంధించి 5 శాసనసభ స్థానాలకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియోజకవర్గ కేంద్రాలకు కేటాయించడం పూర్తయిందన్నారు.థర్డ్ రాండమైజేషన్ ప్రక్రీయ ద్వారా బృందాల కే టాయింపు జనరల్ అబ్జర్వర్‌ల సమక్షంలో నిర్వహించామన్నారు.


IN THE COURT OF THE HON'BLE XIV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S.NO 507 OF 2023

Between:
1. YEDAVILLI REKHA RAMANI... ...Plaintiff

AND

THE TAHSILDAR, HIMAYATNAGAR Mdl. Hyd. & another... ...Defendants

**NOTICE**

TO
ALL CONCERNED

Please take notice that the plaintiff has filed the above suit against the defendants for Declaration to Declare the plaintiff as Legal Heir and Successor of late Yedavilli Satyanarayana Murthy and late Yedavilli Kasturi Ramani, the above case is posted on 14-12-2023 for your appearance if any, hence you are hereby directed to appear before the Hon'ble court on 14-12-2023, at 10.30 A.M either in person or through Advocate, failing which the matter will be decided in your absence as per law.

Hence this Notice.

// BY THE ORDER OF THE HON'BLE COURT//

M/s. K.NARENDER KUMAR,
K.RAJ SHEKAR,
P.SHIVA KUMAR DAS
Advocate's
off: 3-3-1013,
Beside Ranga Stores,
Qutbiguda, Hyderabad-27, T.S
Cell: 9848453789.

## చివరి రోజు మండలంలో జోరుగా ప్రచార పర్వం


బంట్వారంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**బంట్వారం, నవంబరు 28, (ప్రభాతవార్త) :**
సాధారణ ఎన్నికలు ప్రచారం ఘట్టం మంగళవారంతో ముగియనుండడంతో ప్రచారాలు జోరందుకున్నాయి. మండల పరిధిలోని తొరుమామిడి, బంట్వారం, రొంపల్లి, సల్బత్తాపూర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. చేతి గుర్తుకే ఓటు వేయాలని, కాంగ్రెస్ జెండాన ం ప్రదర్శిస్తూ ఇంటింటికి తిరిగి ఓటర్లకు అవగాహన కల్పించారు. పలు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు వీధుల్లో తిరుగుతు ప్రచారం నిర్వహించగా రొంపల్లి గ్రామంలో ఏకంగా రైతులు ఎడ్లబండ్ల ను ర్యాలీగా తీస్తూ గ్రామంలో సందడి చేశారు. ప్రతి ఇంటికి తిరిగి నమూనా బ్యాలెట్ బాక్స్ తీసుకెళ్లి చేతి గుర్తు చూపిస్తూ ఓటు వేయాలని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పంది వెంకటయ్య, మొగులయ్య, ఈసాక్, సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ పద్మ, ఆలంపల్లి శ్రీనివాస్, వెంకటేశం, సంగమేశ్వర్, రాధాకృష్ణ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అన్నదానం


శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనం దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మజీద్‌పూర్ గ్రామానికి చెందిన సామల సావిత్రి ఆమె కుమారుడు సామల సదాశివరెడ్డి, స్వప్న దంపతులు, కుటుంబ సభ్యులు మన్విత, చేతన్ తేజ్‌రెడ్డిలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముందుగ శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసి ఆ తరువాత అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. శామీర్‌పేట గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో పూజలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. దీనిలో శామీర్‌పేట, వివిధ గ్రామాల నుంచి భక్తులు, పలువురు ప్రజాప్రతినిధులు, రాజీవ్‌రహదారి నుంచి వెళ్లె భక్తులు కూడ పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావుపూలేకు నివాళులు


మహాత్మ జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**కడ్తాల్, నవంబరు 28 ప్రభాతవార్త :**
విద్యలేనిదే (మానసిక) వికాసం లేదు. వికాసం లేనిదే పురోగతిలేదు, పురోగతి లేనిదే (ఆర్థిక) ప్రగతిలేదు ప్రగతి లేకనే శూద్రులు, అతిశూద్రులు అధోగతిపాలయ్యారు. ఇన్ని అనర్థాలకు మూలం విద్య లేకపోవడమే సమాజంలోని కులపరమైన వివక్ష ను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసి న అనాథలు, వితంతువుల సంరక్షణకు పాటుపడిన సమాజ సేవకుడు బాలికల విద్యను ప్రోత్సహించిన ఆద్యుడు మహిళల సమాన హక్కులు తేవడంలో ఎనలేని కృషి చేసిన సమతావాది మన మహాత్మా జ్యోతిభాపూలె 133వ వర్ధంతి సందర్భంగా పవిత్ర స్మృతికి నివాళులర్పిస్తూ కడ్తాల్ మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పల వెంకటేష్, పలువురు నాయకుల ఆధ్వర్యంలో ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి సభ్యుల అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ రామకృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్, కోఆప్షన్ మెంబర్ జహంగీర్‌బాబా, వార్డు సభ్యులు మహేష్, రాంచందర్, బిక్షపతి, యువజన సంఘాల నాయకలు ఎర్రోళ్ల రాఘవేందర్, సీనియర్ నాయకులు ఛందోజీ, వేణుగోపాల్, మిర్యాణం అనిల్, క్యామ చంద్రశేఖర్, భగీరథ, కరుణాకర్, కుమార్ పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

**కోట్‌పల్లి, నవంబరు 28, ప్రభాతవార్త;**
సాధారణ ఎన్నికలు ప్రచారం ఘటం మంగళవారం నాడు ముగియడంతో ఎన్నికల ప్రచారలు జోరుగా సాగాయి. మండల పరిధిలోని రాంపూర్, ఎన్నారం మోత్కుపల్లి, కంకణాలపల్లి, తదితర గ్రామాలల్లో మంగళవారం నాడు నాయకులు పార్టీ కార్యకర్తలు అందరు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా బీసీసెల్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్‌లు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. వికారాబాద్ నియోజక వర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రసాద్‌కుమార్‌కు భారీ మోజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు, ఎన్నారం, వెంకట్‌రాంరెడ్డి, రాంపూర్ మాధవ్, బందయ్య, కంకణాలపల్లి, రాజేందర్‌రెడ్డి, రాములునాయక్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.


రాంపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేస్తున్న పార్టీ కార్యకర్తలు,

# కెసిఆర్ మాయమాటలను నమ్మకండి : గడ్డం ప్రసాద్ కుమార్


ప్రచారంలో మాట్లాడుతున్న గడ్డం ప్రసాద్ కుమార్

**ధారూర్ నవంబరు28, ప్రభాతవార్త :**
కెసిఆర్ మాయమాటలను నమ్మి మళ్లీ ప్రజలు మోసపోవద్దని వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం ధారూర్ మండల పరిధిలోని అల్లిపూర్, నాగారం, డికె తండా, అల్లపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఆయనకు ప్రజలు పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రేవంత్ రెడ్డి సిఎం కాబోతున్నారని అన్నారు. ఇప్పటికే సర్వేలలో కాంగ్రెస్ పార్టీ 82 సీట్లతో దూసుకెళ్తోందని తెలిపారు. కెసిఆర్ తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానని అవినీతి తెలంగాణ తయారు చేశాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో ఉన్న అన్ని బెల్ట్ షాపులు తీసేస్తామన్నారు. 9 సంవత్సరాల నుండి తగ్గియని గ్యాస్ ధరను ఇప్పుడు గెలిపిస్తే తగ్గిస్తారని అన్న మాటను నమ్మరాదని ప్రజలకు సూచించారు. ఇప్పటికైనా ప్రజలు మాయమాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మోజర్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ జడ్పిటిసి రాములు, మాజీ ఉప సర్పంచ్ యూనోస్, నాయకులు రామ్ రెడ్డి బాబా ఖాన్, బుజ్జయ్య గౌడ్, నాగారం సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, ముదిరాజ్ అశోక్ , దావూద్ కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 30న ఎన్నికలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఫ్లెక్సీ దర్శనం


ఎన్నారం గ్రామంలో తొలగించని కేసీఆర్ ఫ్లెక్సీ

**కోట్‌పల్లి, నవంబరు 28, ప్రభాతవార్త :**
ఈనెల 30న రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు ఉన్నాయి. కానీ ఇక్కడ కేసీఆర్ ఫ్లెక్సీ దర్శనమిస్తుంది. ఎన్నికల కమీషన్ ఎంత పకడ్బందిగా పని చేస్తే అంత మంచి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పాడతాయని చెప్పుకోవచ్చు అయితే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కమీషన్ అధికార పార్టీకి అనుకూలంగా పని చేస్తుందని ఇప్పటికే ప్రతి పక్షాలు సైతం పిర్యాదులు చేయడం జరిగింది. గ్రామ స్థాయిలో మండల స్థాయిలో ఎన్నికల నిబంధనలు తుచా తప్పకుండా అమలు చేయడం ఎన్నికల అధికారులదే ఎన్నికల నిబ్బంధనల మేరకు అనుమతులు లేకుండా ఎన్నికల బోర్డులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదు. అయితే ఈనెల 23న వికారాబాద్‌కు కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని నియోజక వర్గ ప్రజలందరికి దళితులకు దళితబంధు అమలు చేస్తామని చెప్పడంతో తిరిగి 24న మండల వ్యాప్తంగా నాయకులు కేసీఆర్ ఫ్లెక్సీలకు ఏర్పాటు పాలభిషేకం చేసి వదిలేశారు. అయితే ఎన్నికల కమీషన్ అదేశాల ప్రకారం గోడలపై రాతలను కుడా రాయకూడదు. అలాంటివి ఏమైన ఉంటే వెంటనే అధికారులు తోలగించాల్సి ఉంటుంది. కానీ మండలంలో మాత్రం ఎన్నికల కమీషన్ సక్రమంగా పని చేయడం లేదనిపిస్తుంది. ఇందుకు తాజా ఉదాహరణ కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్నారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి సీఎం, కేసీఆర్ ఫ్లెక్సీ ఇంకా తొలగించలేదు. 30న ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల అధికారుల పనితీరుపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తగ్గిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# 30నుండి కడ్మూరు గ్రామంలో శివాలయం వార్షికోత్సవాలు


జాతరుకు ముస్తాబైన పూడూరు మండలం కడ్మూరు గ్రామ శివాలయం

**పూడూరు, నవంబరు 28, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామంలో ఈ నెల 30వ తేదీనుండి డిసెంబర్ 2వ తేదీవరకు జరిగే శ్రీ శివాలయ 19వ వార్షికోత్సవ (జాతర) కార్యక్రమాలకు ఆలయం (గుడి) ముస్తాబయ్యింది. ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు వేదమూర్తులు మహేశ్వరుల అద్వర్యంలో స్వామివారి రుద్రాభిషేకం అనంతరం, ఇతర కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఉదయం గం.10.45 నిమిషాలకు పెద్ద ఉమ్మెంతాల పీఠాధిపతులు శ్రీవెంకటదాసులవారి అద్వర్యంలో కళాకారుల బృందంచే సంకీర్తన కార్యక్రమాలు, మధ్యాహ్నం 2 గంటలకు భగవద్గీతా పారాయణం, శివగీతా పారాయణం, కిషన్ పంతులు అద్వర్యంలో వివిద గ్రామాల భజన మండలీలచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పి నాగభూషణం సాహితీ సమితీ రంగారెడ్డి జిల్లా గౌరవ సలహాదారు అద్వర్యంలో సాయంత్రం 5 గంటలకు మహనీయుల ప్రవచనములు, సాయంత్రం 6 గంటలకు సాహస్ర దీపాలంకరణ, రాత్రి 7:30ని.ల తెలుగు అధ్యాపకులు డా. భాస్కర్‌యోగిప్రవచనములు జరుగుతాయని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ శుక్రవారం రోజు అఖండ నమ:శివాయ నామస్మరణ, ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి అవార్డు గ్రహిత యు మహేశ్వర్, పండితులు శివానందం అద్వర్యంలో సామూహిక యజ్ఞములు జరుగుతాయని వివరించారు. రాత్రి 8 గంటలకు ప్రధానోపాధ్యాయులు చిన్నిక్రిష్ణ అద్వర్యంలో కడ్మూరుగ్రామ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యర్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 9 గంటలనుండి వివిద గ్రామాల భజన మండలీలచే భజన కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. మధ్యాహ్నం 2 గంటలకు భజన కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపాలంకరణ, మరియు సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సద్గురు శంకరమ్మ ఆశ్రమ బృందంచే భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. డిసెంబర్ 2వ తేదీ శనివారం రోజు ఉదయం 6 గంటలకు కుంభాభిషేకం, అఖండ నమ:శివాయ నామస్మరణ, ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శివపార్వతుల కళ్యాణం, సాయంత్రం 6 గంటలకు రథము ఊరేగింపు జరుగుతాయన్నారు. రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇట్టి కార్యక్రమాలకు వివిద గ్రామాలనుండి భక్తులు భారీసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

# కుటుంబ పాలన, నేరచరిత్ర కలిగిన నాయకులకు బుద్ధి చెప్పాలి

## - బిజెపి అభ్యర్థి కె.ఎస్ రత్నం


షాబాద్‌లో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నం

**షాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :**
కుటుంబ పాలన, నేరచరిత్ర కలిగిన నాయకులకు బుద్ధిచెప్పి, మచ్చలేని నాయకులను గెలిపించాలని బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నం అన్నారు. మంగళవారం ప్రచారంలో భాగంగా షాబాద్ మండల కేంద్రం నుండి సర్దార్‌నగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాలె యాదయ్య కుటుంబ సభ్యులందరు పదవులు అనుభవిస్తూ కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవడం తపి ్పతే చేవెళ్ల అభివృద్ధి చేయలేకపోయాడన్నారు. నేర చరిత్ర కలిగిన నాయకులను చట్టసభలకు పంపిస్తే అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉందని, వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. తాను ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70ఏళ్ల పాలనలో పేదల బ్రతుకులు ఏమి మార్చలేదన్నారు. 10ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దోచుకోవడమే తప్ప ప్రజలకు చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిన ఒక్కసారి బీజేపీకి అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, మండల అధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేష్, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, మహేందర్, గోపాల్, మహేష్, క్యామ నారాయణ, విజయ్, సాయి, గ్రామాల శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ కమిటీల సభ్యులు తదితరులు ఉన్నారు.

# ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం..చివరి రోజు హోరాహోరీ

-ర్యాలీలు, రోడ్‌షోలతో ట్రాఫిక్‌కు అంతరాయం
-ఓటర్లకు ప్రలోభాలు షురూ..సంఘాలకు డబ్బుల ఎర

**ఘట్‌కేసర్, నవంబర్ 28, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టానికి తెరపడింది. ప్రధాన పార్టీలు గత కొన్ని రోజులుగా హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటలకు అభ్యర్థులు తమ ప్రచార పర్వాన్ని ముగించారు. ప్రచారం ముగింపు రోజు మంత్రి మల్లారెడ్డి ఘట్‌కేసర పట్టణంలో రోడ్‌షో, చౌదరిగూడలో 500 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. బిజెపి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి పలు చోట్ల రోడ్‌షోలు జరిపి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు ప్రచారాన్ని తెరపడటంతో ఇక ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఆయా పార్టీలు యత్నిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా మైక్‌లతో మోతమోగించిన అభ్యర్థుల ప్రచార వాహనాలు నిశ్శబ్దంగా మారాయి. కాగా అభ్యర్థుల అనుచరులు కుల, కాలనీ, యువజన, డ్వాక్రా సంఘాలకు గాలం వేస్తున్నారు. ప్రచారం ముగియడంతో ఓటర్లరు ప్రత్యక్షంగా కలుసుకునే అవకాశం లేకపోవడంతో డబ్బులు యుపిఐ సాధనాలు ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం, అకౌంట్ బదిలీల ద్వారా పంపిస్తున్నారు. ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండగా ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు హోరీహోరీగా ప్రచారం పూర్తి చేసి ఒక ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు ప్రచారంలో బీజీగా పాల్గొని ఇప్పుడు అంతర్గత మంతనాలు చేస్తున్నారు.

మద్యం, బార్లు కూడా మూడు రోజుల పాటు మూతపడటంతో ముందుగానే నిల్వ చేసుకున్న లిక్కర్‌ను అక్రమంగా విక్రయించేందుకు బెల్టు షాపు నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేసుకున్నారు.

## 30న వేతనంతో కూడిన సెలవు

**ఆదిభట్ల నవంబరు28, ప్రభాతవార్త :** రాష్ట్ర శాసన సభకు ఈనెల 30న పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతీ హూలికేరీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల30న గురువారం అన్ని ప్రభుత్వ సంస్థలకు , పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. కాగా పోలింగ్ కేంద్రాలుగా, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లుగా ఎన్నికల నిర్వహణలో భాగంగా వినియోగిస్తున్న విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు ఈనెల 29న కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ స్థానికంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

## భూతగాదాల్లో హత్య చేసేందుకు కుట్ర పన్నిన వ్యక్తికి జైలు శిక్ష

**యాచారం నవంబరు28, ప్రభాతవార్త :** భూమి తగాదాలలో ఓ వ్యక్తిని హత్య చేసేందుకు కుట్ర పన్నిన వ్యక్తికి 5సంవత్సరాల కఠిన కారకార శిక్ష ఐదు వేల జరిమానా విధించిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో చోటుచేసుకుంది. సిఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని పెద్ద మల్లయ్య గూడెం ఆర్ల శ్రీశైలం అదే గ్రామానికి చెందిన గౌడ జంగయ్యను పక్క పొలం విషయంలో భూతగాదాల కారణంగా హత్య చేసేందుకు కుట్ర పన్నాడు. 2020 సంవత్సరం సంబంధించిన కేసు కోర్టులో నేరం రుజువైంది. శ్రీశైలంకు ఐదువేల రూపాయల జరిమానా విధించారు. ఇబ్రహీంపట్నం పిఎస్ శంకర్ శ్రీదేవి, సిఐ సదైయ్య , ఎస్ఐ సురేష్ బాబు సేకరించినట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


చిన్న శంకర్‌పల్లిలో ఇంటింట ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**శంకర్‌పల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పలువురు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. చిన్న శంకర్‌పల్లిలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ బద్దం కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కిషోర్, సాయి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


బ్రహ్మోత్సవాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కడ్తాల్, నవంబరు 28 ప్రభాతవార్త :**
మైసిగండి మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 2వ రోజు మంగళవారం అమ్మవారికి విశేష పూజలు, కార్తీక దీపోత్సవ కార్యక్రమాలను ఆలయ అర్చకులు, పుష్ప రథోత్సవం (చిన్నతేరు) భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో చేపట్టారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ట్రస్టు చైర్మన్ శిరోలి పంతునాయక్, ఆలయ ఈఓ స్నేహలతలు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం


నాగులపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్, నవంబరు 28, ప్రభాతవార్త:**
సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని నాగులపల్లి సీనియర్ నాయకులు బి, చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం నాగులపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, నాగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. పావలవడ్డి రుణాలు, ఆరోగ్యశ్రీ, రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరిందని అన్నారు. బిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని, మార్పు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం పక్కా అని అన్నారు. తాండూరులో మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టంచేశారు.

## వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లకు కౌన్సిలర్ విజ్ఞప్తి


ఘట్‌కేసర్‌లో వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా చివరి రోజు ఇంటింటికి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ శశికళ దేవేందర్

**ఘట్‌కేసర్, నవంబర్ 28, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, పటేల్‌నగర్ తదితర కాలనీల్లో మంగళవారం ఆమె కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. మేడ్చల్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గెలిస్తే సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీల పథకాలు అమలు చేస్తుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, మొల్గురం రాంమోహన్, నాయకులు బర్ల రాధాకృష్ణ, శశిధరణ్, దంతాల వెంకటయ్య, మన్నె సత్తిరెడ్డి, అబ్బసాని పొన్నయ్యయాదవ్, సోమసాని వెంకటేశ్, దంతూరి గోపాల్‌గౌడ్, సార శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, సంతోష్, శివరాత్రి సురేశ్, బర్ల సహదేవ్, సుధాకర్, సురేశ , రాంబాబు, సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

### -డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి


కాంగ్రెస్‌లో చేరిన మంబాపూర్ బిఆర్ఎస్ కార్యకర్తలు

**పెద్దేముల్, నవంబరు 28, ప్రభాతవార్త:**
బడుగు, బలహీన వర్గాల అభ్యున్యతికి కృషి చేసింది కాంగ్రెస్సేనని డీసీసీబి చైర్మెన్, తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి అధ్వర్యంలో మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు జే.మహేందర్, చెన్నారం స్వామిదాసు, గిడ్డ అనిల్ కుమార్ తదితరులు బుయ్యని మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్బంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటివల మెనిపెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారేంటీలను చూసే కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. తాండూరులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, మాజీ యంపిటిసి డి,రాజు, యువనాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, శరత్‌తేజారెడ్డి, మంగలి పాండు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ 3వ సారి సీఎం కావాలి

### -షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

**షాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మూడవ సారి సీఎం కావాలని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సంకేపల్లిగూడ, శేరిగూడ, సీతారాంపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నర్సింగ్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్‌లు శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, సర్పంచులు పాండురంగారెడ్డి, దర్శన్, మాజీసర్పంచ్ సురేష్, నాయకులు రాజు, వేమారెడ్డి, సీతారాంరెడ్డి తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి